ఛాలెంజ్ ద్వారా మూల్యాంకనము చేయుటకు ఒక సబ్జెక్టుకు రుసుము 10,000/- (పదివేల రూపాయలు) ఛాలెంజ్ రుసుముగా చెల్లించవలయును. తిరిగి మూల్యాంకనము ముగ్గురితో కూడిన కమిటీతో జరపబడును. వీరిలో ఒకరిని అభ్యర్థి చదివి నటువంటి కాలేజి ప్రిన్సిపాల్ విద్యార్థిని సంప్రదించి, మరో ఇద్దరిని విశ్వవిద్యాలయం, నామినేట్ చేయుదురు. అభ్యర్థి మార్కుల పత్రంలోని మార్కులలో 15 శాతము కన్నా తక్కువ ఉన్నచో, అభ్యర్థి ఛాలెంజ్ రుసుమును కోల్పవడం జరుగుతుంది. ఈ తేడా 15 శాతము కన్నా ఎక్కువ ఉన్నచో ఛాలెంజ్ రుసుమును అభ్యర్థికి తిరిగి ఇవ్వడం జరుగుతుంది. ఛాలెంజ్ మూల్యాంకనము తర్వాత 15 శాతము కన్నా ఎక్కువ మార్పు ఉన్నా లేదా అభర్థి ఫెయిల్ నుంచి పాస్ అయిన కొత్త మార్కులు ఇవ్వబడును. కానిచో పాత మార్కులే వచ్చును.

ఛాలెంజ్ ద్వారా తిరిగి మూల్యాంకనకు అభ్యర్థి విజ్ఞాపన పత్రాన్ని అతని / ఆమె కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా పరీక్షల విభాగపు సంచాలకునికి పంపవలసియున్నది. ఈ విజ్ఞాపన పత్రంతో పాటు రుసుము (రు. 10,000 బ్యాంకు డి.డి. రిజిస్ట్రార్ జె.ఎన్.టి.యు.కాకినాడ పేరు మీద కాకినాడ లోపే చేసే విధంగా ) మరియు మార్కుల పత్రం కాపీ జత చేయవలసి యున్నది.